## నాలుగు లక్షల రూపాయల నిధులతో కాలువ అభివృద్ధి పనులు

---గతంలో అధికారులకు రాజకీయ నాయకులకు చెప్పిన ఫలించని వైనం

---ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్

---ఎమ్మెల్యే ఎంజీఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం సోదరులు



మెళియాపుట్టి, శివ సూర్య జులై 11 : గతంలో ఎంతో మంది అధికారులకు, రాజకీయ నాయకులకు తెలియజేసినప్పటికీ ముస్లిం సోదరుల పనులు నిర్వహణ జరగలేదని, నేడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఎంజీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి పనులు ప్రారంభించారని ముస్లిం సోదరులు అన్నారు. వివరాలకు వెళ్తే... మండల కేంద్రంలోని ముస్లిం వీధిలో మురికి నీటి కాలువాలతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే స్పందించి తక్షణమే నిధులు మంజూరు చేయించారు. ముస్లిం సోదరుల సౌకర్యార్థం రూ.3.80 లక్షల వ్యయంతో 63 మీటర్ల పొడవున కాలువ నిర్మాణ పనులను ప్రారంభించారు. ముస్లిం వీధికి సమీపంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నప్పటికీ విద్యార్థులు ప్రతిరోజూ మురుగు నీటిలోనే రాకపోకలు చేయవలసిన పరిస్థితి నెలకొంది. విషయం గమనించి కోసమాల పిఎసిఎస్ చైర్మన్ సలాన మోహనరావు సూచనలతో మండల అధికారులు కాలువ నిర్మాణానికి అనుమతులు కల్పించారు. కాలువ నిర్మాణం పూర్తయితే మురుగునీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడి, స్థానిక ప్రజలు, విద్యార్థులకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యేకి, మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతగురువు, బోను సురేష్. గేదెలు మిన్నారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ "“సోషల్ మీడియా” రాక్షసుల ఆటలు సాగవ్

ఎమ్మెల్యే : ఎంజీఆర్



మెళియాపుట్టి, శివ సూర్య ,జులై 11 : మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి, ఆయన బృందం యొక్క సోషల్ మీడియా రాక్షసుల ఆటలు ఇక సాగవని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. దేశద్రోహి శక్తులకు, సోషల్ మీడియా ముఠాలకు జగన్ అండగా నిలుస్తూ సమాజంలో అలజడులు సృష్టిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. నెలనెలా ముడుపులు తీసుకునే ఈ సోషల్ మీడియా రాక్షసులు, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం చేస్తున్న 'అభివృద్ధి యజ్ఞాన్ని' భగ్నం చేయడానికి చూస్తున్నారని ఆరోపించారు. జగన్ బెంగళూరు ప్యాలెస్ లో కూర్చొని కుట్రలు పన్నుతు, పోలీస్ అధికారులను సైతం బెదిరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెంబర్ వన్ స్థానంలో ఉన్నాయని ప్రధాని మోదీ, అమిత్ షా ప్రశంసించారని ఈ సందర్భంగా తెలియజేశారు., చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రైతులకు శుభవార్త: పంటల బీమా నమోదు మొదలైంది



మంత్రాలయం,శివసూర్య, జూలై 11:ఖరీఫ్ 2026 పంటలకు ప్రధానమంత్రి పంటల బీమా, వాతావరణ ఆధారిత బీమా పథకాల కింద నమోదులు ప్రారంభమయ్యాయని మంత్రాలయం మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ తెలిపారు.వరి, మొక్కజొన్న, కందులు, జొన్న, ఆముదం, మిర్చి, కొర్ర, సజ్జలు, ఉల్లి పంటలు వేసిన రైతులు ఈ బీమా చేసుకోవచ్చు. ఎకరాకు 32 రూపాయల నుంచి 360 రూపాయల వరకు మాత్రమే రుసుము కట్టాలి. ఈ పంటలకు చివరి తేదీ డిసెంబరు 15.ప్రత్తి, వేరుశనగ, టమాటా వేసిన వారు జులై 15లోపు కట్టాలి. బ్యాంకులో రుణం తీసుకున్న రైతులకు ఇది తప్పనిసరి. మిగతా రైతులు కూడా బ్యాంకు, మీ-సేవ, వ్యవసాయ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవచ్చు. వర్షం, వరద, కరువు వల్ల పంట పోతే బీమా డబ్బు వస్తుందని జీరా గణేష్ చెప్పారు.

## తుంగభద్రను కాపాడుకోండి



మంత్రాలయం,శివసూర్య, జూలై 11:రాఘవేంద్ర స్వామి పవిత్ర క్షేత్రం వద్ద ప్రవహిస్తున్న తుంగభద్ర నది కాలుష్య కాసారంగా మారుతోందని స్థానిక యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.నదిని పరిశుభ్రంగా ఉంచేందుకు ఉదయ్, లక్ష్మణ్, దస్తగిరి, వినయ్, ఇర్ఫాన్, రాజు, గణేష్, సంతోష్ ఆధ్వర్యంలో యువకులు స్వచ్ఛ సేవా కార్యక్రమం చేపట్టారు. నది ఒడ్డున, నీటిలో పడి ఉన్న ప్లాస్టిక్ కవర్లు, మద్యం బాటిళ్లు, పూజా సామగ్రి, ఆహార పదార్థాల వ్యర్థాలను గంటల కొద్దీ శ్రమించి సేకరించి చెత్త బుట్టల్లో వేశారు.నదిలో చెత్త పడేయడం వల్ల తాగునీరు కలుషితం అవుతుందని, చేపలు, ఇతర జీవరాశులు చనిపోతున్నాయని యువకులు ఆందోళన చెందారు. పరిసరాల్లో దుర్వాసన వస్తుందని, రోగాలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులు నదిలో పూజా సామగ్రి, ప్లాస్టిక్ వస్తువులు వేయవద్దని విజ్ఞప్తి చేశారు. స్థానికులు కూడా బాధ్యతగా వ్యవహరించి నది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కాలుష్య రహిత తుంగభద్రగా మన మంత్రాలయానికి పేరు తేవాలని యువకులు పిలుపునిచ్చారు.

## విజయాంద్ర తీర్థుల వారి రథోత్సవానికి ముఖ్య అతిథిగా ఈబీజీ గోవింద్ గౌడ్‌కు ఆహ్వానం



హొళగుంద శివసూర్య న్యూస్ జులై 11:స్థానిక హొళగుందలోని విజయాంద్ర తీర్థుల వారి మృతిక బృందావన సన్నిధానంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న శ్రీ విజయాంద్ర తీర్థుల వారి మహా రథోత్సవ మహోత్సవానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారిని విజయాంద్ర తీర్థుల సేవా ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించి, మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, శ్రీ స్వామివారి ఫల మంత్రాక్షతలను ఈబీజీ గోవింద్ గౌడ్ గారికి అంధించి , వారి చేతుల మీదుగానే రథోత్సవాన్ని ప్రారంభించాలని కోరారు. అందుకు ఈబీజీ గోవింద్ గౌడ్ గారు సానుకూలంగా స్పందించి, ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఈబీజీ గోవింద్ గౌడ్ గారు మాట్లాడుతూమన సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. విజయాంద్ర తీర్థుల వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి భావనలను మరింత బలోపేతం చేస్తాయి. ప్రజలకు సేవ చేయడం ఎంత గొప్పదో, దైవ సేవలో భాగస్వామ్యం కావడం కూడా అంతే గొప్పదని నేను విశ్వసిస్తున్నాను. రథోత్సవం అత్యంత వైభవంగా విజయవంతం కావాలని శ్రీ స్వామివారిని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్.జే. మురళీధర్ ఆచార్, హెచ్.జే. రాఘవేంద్ర ఆచార్, గురురాజు, హెచ్.జే. పవన్ ఆచార్, కె. శ్రీహరి, జీరా మంజు, వెంకటేష్ తదితర పెద్దలు, సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## పేద కుటుంబాలకు అండగా సీఎం సహాయనిధి శాసనసభ్యులు: మామిడి గోవిందరావు

--- బూరగాం గ్రామానికి చెందిన బాలు పొల్లాయి కి 1,83,957/- రూపాయిలు.

--- పెద్ద పద్మాపురం గ్రామానికి దుబ్బ కుమారి కి 56,225/- రూపాయిలు

---ధన్యవాదములు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు



మెళియాపుట్టి, శివ సూర్య, జూలై 11: పాతపట్నం,మెళియాపుట్టి, మండలంలో గల పలువురు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతూ... స్థానిక నాయుకుల ద్వారా శాసనసభ్యులు మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,40,182/-రూపాయలు ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

## మంత్రాలయంలో జులై 28, 29, 30న శిక్షణా తరగతులు



మంత్రాలయం,శివసూర్య,జూలై 11:జులై 28, 29, 30 తేదీలలో మంత్రాలయంలో జూ× జిల్లా స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జి.గిడ్డయ్య తెలిపారు. మంత్రాలయంలో ఆయన మాట్లాడుతూ.. శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ సిద్ధాంతాలపై అవగాహన కల్పించడమే శిక్షణ ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ముస్నేప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ గడువు ఈ నెల 14తో ముగింపు



మంత్రాలయం,శివసూర్య, జూలై 11:సిఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ ఈ నెల 14వ తేదీతో ముగియనుందని మంత్రాలయం నియోజకవర్గ నమోదు అధికారి అనురాధ, తహసీల్దారు రమాదేవి స్పష్టం చేశారు.శనివారం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇంకా ఫారాలు సమర్పించని వారు వెంటనే తమ పరిధిలోని బిఎల్ఓలను సంప్రదించి అవసరమైన వివరాలు అందించాలని కోరారు. గడువు పొడిగింపు ఉండబోదని తెలిపారు.ప్రతీ గడపకు వెళ్లి వివరాలు సేకరించి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎవరి ఓటు హక్కు కూడా కోల్పోయే పరిస్థితి రాకూడదని అధికారులు సూచించారు. సిబ్బంది బాధ్యతగా పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఓటరు జాబితాలో పేరు నమోదు, సవరణలు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అన్ని అంశాలపై ఫారాల్లో సరైన సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఒక్కటయ్యారు... కలిసి నడిచేందుకు సిద్ధం డి.బెళగల్ టీడీపీ కుటుంబం ఇంచార్జికి మద్దతు



మంత్రాలయం,శివసూర్య, జూలై 11:మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి అభివృద్ధి దృక్పథం, అందరికీ సమాన న్యాయం చేసే నాయకత్వంపై విశ్వాసంతో కోసిగి మండలం డి.బెళగల్ గ్రామంలో టీడీపీ రెండో వర్గం నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చారు.ఎస్సీ కాలనీకి చెందిన సుమారు 20 కుటుంబాలు గ్రామ అధ్యక్షుడు తలారి ఉసేని సమక్షంలో మాధవరం టిడిపి కార్యాలయంలోబిరాఘవేంద్ర రెడ్డి నాయకత్వంలోకి వచ్చి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "వ్యక్తుల కంటే పార్టీ బలోపేతమే మాకు ముఖ్యం. రాఘవేంద్ర రెడ్డి గారి నాయకత్వంలోనే గ్రామానికి, ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో మేమంతా ఒకే కుటుంబంగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాం. రాబోయే ఎన్నికల్లో డి.బెళగల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడేలా కృషి చేస్తాం" అని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ కాలనీకి చెందిన హరిజన నల్లన్న, వీరేశ్, ముకప్ప, ఈరన్న, సుందర్ రాజు, యోహాను, ఆనంద్, ప్రకాష్ తదితరులు ఇంచార్జి గారికి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు డీలర్ గుండెష్, డీలర్ తిరుమలేష్, రైతు విభాగం సెక్రటరీ తలారి బసవ, సాతర్ల శీను, తలారి సీతారాముడు, చాకలి లక్ష్మన్న, మెకానిక్ ఈరన్న, వాచ్‌మెన్ ఈరన్న, యేసురాజు, ప్రకాష్, బసవరాజు, తిమ్మప్ప తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముందు నీ పార్టీ పరిస్థితి ఏంటో చూసుకో... వైసీపీ నాయకుడు మురహరి రెడ్డిపై టీడీపీ నాయకులు ఆగ్రహం



నందవరం, శివసూర్య, జూలై 11:నందవరం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్, మండల టీడీపీ అధ్యక్షుడు కాసీంవలి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసిపి నాయకుడు మురహరి రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ముందు నీవు ఏ వర్గంలో ఉన్నావో ఏ పార్టీలో ఎప్పుడు మారుతున్నావో తెలుసుకొని మాట్లాడాలని మండిపడ్డారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి పార్టీలకు అతీతంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాలుగా సేవలు అందిస్తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇది చూసి ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడపాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పూటకు పార్టీ మారే వ్యక్తులు కూడా నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ముందు మీ వైసీపీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతా ఉందని, మా గురించి ఆలోచించకుండా మీ పార్టీ గురించి ఆలోచించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమానికి జి వెంకటరామిరెడ్డి, పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాలికలకు సైబర్ క్రైమ్ గురించి జీవన నైపుణ్యాలు గురించి కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తున్న సిస్టర్ విద్యా





కర్నూలు, శివసూర్య,జూలై 11: శనివారం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు లో భాగంగా తుళ్ళూరు మండలం పెదపరిమి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు బాలికలకు సైబర్ క్రైమ్ ,జీవన నైపుణ్యాలు గురించి,ప్రభుత్వ ఉచిత హెల్ప్ లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సిస్టర్ విద్యా మాట్లాడుతూ బాలికలపై సైబర్ క్రైమ్, లైంగిక హింస, లైంగిక వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా, నిర్బంధ వివాహాలు, డిజిటల్ వేధింపులు, ఆన్-లైన్ వేధింపులు సైబర్ బుల్లీయింగ్, వంటి అనేక రూపాల్లో దాడులు జరుగుతున్నాయని,ఇవి బాలికల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి, సామాజిక భద్రతకు ముప్పు కలిగిస్తాయి, దీనికి కుటుంబం, సమాజం, ప్రభుత్వాల నుండి నివారణ చర్యలు అవసరం అని మేము మన తుళ్ళూరు మండలం లో 10 గ్రామాలలో బాలల హక్కుల పరిరక్షణ కోసం, బాల్య వివాహాలు నివారణ కోసం, బడి ఈడు పిల్లలు ఎవరూ కూడా బడి బయట ఉండకూడదు అనే లక్ష్యం తో పని చేస్తున్నాము అన్నారు. అనంతరం పెద్దిపాగ అనిల్ మాట్లాడుతూ సెల్ ఫోన్ల వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వాటి అతి వినియోగం బాలికల ఎదుగుదలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుంది, కాబట్టి సమతుల్యత పాటించడం ముఖ్యం అని పిల్లల అక్రమ రవాణా అనేది ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలోనూ ఉన్న తీవ్రమైన నేరంగా అంతర్జాతీయంగా గుర్తించబడింది అని ఎవరైనా ఇటువంటి వాటికి పాల్పడితే 1098 ఉచిత హెల్ప్ లైన్ నంబర్స్ కి తెలియ జేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ స్టాఫ్ అత్తోట పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ గడువు ఈ నెల 14తో ముగింపు ---సమావేశంలో పాల్గొన్న జడ్పీ సీఈవో వెంకటరమణ



మెళియాపుట్టి,శివసూర్య, జూలై 11:ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ ఈ నెల 14వ తేదీతో ముగియనుందని జడ్పీ సీఈవో కే వెంకటరమణ అన్నారు. శనివారం మెళియా పుట్టి తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..., ఇంకా ఫారాలు సమర్పించని వారు వెంటనే తమ పరిధిలోని బి ఎల్ ఓ లను సంప్రదించి అవసరమైన వివరాలు అందించాలని కోరారు. గడువు పొడిగింపు ఉండబోదని తెలిపారు. ప్రతీ గడపకు వెళ్లి వివరాలు సేకరించి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎవరి ఓటు హక్కు కూడా కోల్పోయే పరిస్థితి రాకూడదని అధికారులు సూచించారు. సిబ్బంది బాధ్యతగా పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఓటరు జాబితాలో పేరు నమోదు, సవరణలు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అన్ని అంశాలపై పత్రాలలో సరైన సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తాసిల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో నరసింహం ప్రసాద్ పండా తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నందవరం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి











నందవరం,శివసూర్య, జూలై 11:నందవరం మండల కేంద్రంలో నిర్వహించిన భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఘనంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నందవరం మండలంలోని గ్రామ ప్రజలు, యువత ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ముందుగా మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గారు, భారీ ర్యాలీలో పాల్గొంటూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక కార్యక్రమాల నడుమ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించి, సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ రూపకర్త మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, విద్య మరియు అణగారిన వర్గాల సాధికారతకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడని, అందరివాడని కొనియాడారు. రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించే శక్తివంతమైన పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యను ఆయుధంగా చేసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే, కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి మరియు ప్రతి వర్గం సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, డాక్టర్ అంబేద్కర్ కలలుగన్న సమానత్వ సమాజ నిర్మాణ దిశగా ప్రజలందరూ కలిసి ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నందవరం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్, మార్కెట్ యార్డు డైరెక్టర్, డిసేబుల్డ్ వెల్ఫేర్ ఒ మల్లెల ట్రస్ట్ అధినేత, టీడీపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, నందవరం మండలం మరియు వివిధ గ్రామాల ఎస్సీ యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

